# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 187 పేజీలు - 8 శనివారం 31 మే 2025


## ప్రకృతికి కులం, మతం ఉన్నాయా..? : నటుడు విజయ్

**తొలి అక్షరం/తమిళనాడు:** కుల, మత అంశాలతో మనసును పాడుచేసుకోవద్దంటూ ప్రముఖ నటుడు, 'తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ (విద్యార్థులకు సూచించారు. వాటి ఆధారంగా విభజనను తోసిపుచ్చాలన్నారు. 10, 12 తరగతుల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించిన అనంతరం ఆయన పలు సూచనలు చేశారు. ఈ ప్రకృతికి మతం, కులం ఉన్నాయా..? అని ప్రశ్నించారు.తమిళనాడు రాజధాని చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో విజయ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం అందరికీ సమాన అవకాశాలు ఇచ్చిందని అన్నారు. ప్రజాస్వామిక విలువలను పాటించాలని మీ కుటుంబ సభ్యులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అవినీతి కార్యకలాపాలకు దూరంగా ఉండే వ్యక్తులకు, విశ్వసనీయత కలిగిన వ్యక్తులకు ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు.కులం, మతం ఆధారంగా విభజనను తోసిపుచ్చాలని సూచించారు.

## కాళేశ్వరంపై మరోమారు కుట్రలు



- ఈటెలతో హరీష్ రావు రహస్య భేటీ
- కమిషన్ ముందు ఒక్కటే సమాధానం చెప్పాలని నిర్ణయం
- కెసిఆర్ ఆదేశాలతోనే ఈటెలతో హరీష్ భేటీ
- ట్రంప్ ఒత్తిడితో పాక్‌తో యుద్ధం విరమించడం దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఘాటు విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 30:** కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని హరీష్ రావు, ఈటెల రాజేందర్ అవగాహనకు వచ్చారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు షామీర్ పేటలో రహస్యంగా కలిశారని అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు ఒక ఫామ్ హౌస్ లో సీక్రెట్‌గా కలిశారని ఆరోపించారు. కేసీఆర్ చెప్పారు కాబట్టే హరీష్, ఈటల కలిశారన్నారు. కాళేశ్వరం కమిషన్ విషయంలో అంత ఒకటే సమాధానం చెప్పాలని మాట్లాడు కున్నారన్నారు. ఈ అంశంపై ఈటల రాజేందర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని వందసార్లు చెప్పామన్నారు. కవిత బీజేపీ మీద సర్జికల్ సర్జికల్ స్ట్రయిక్ చేస్తోందని.. దానిపై బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. భాజపా, భారాస సయోధ్య గురించి కవిత ఇప్పుడు బయటపెడుతున్నారు. బండి సంజయ్‌ను భాజపా అధ్యక్ష పదవి నుంచి అన్యాయంగా తొలగించలేదా? భారాసతో దోస్తీకి అడ్డుగా ఉన్నందుకే సంజయ్‌ను తొలగించింది వాస్తవం కాదా? భాజపా నేతల ప్యాకేజీల గురించి రాజాసింగే చెబుతున్నారు. రాజాసింగ్ మాటలకు ఆ పార్టీ పెద్దలు సమాధానం చెప్పాలి.

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం

- మరో పదేళ్లయినా కోలుకోకుండా దెబ్బతీసాం
- భద్రతా దళాలకు అమిత్ షా ప్రశంసలు
- కాశ్మీర్ అభివృద్ధిని కొనసాగిస్తామని ప్రకటన



**తొలి అక్షరం/శ్రీనగర్,మే 30:** పాక్‌పై ప్రతీకార దాడిలో భరాత దళాల సామర్థ్యం అభినంద నీయమని, మన సత్తా ఏమిటో చాటాని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. భారత్‌పై దాడిచేస్తే ధీటుగా సమాధానం ఇస్తామన్న ప్రధాని మోడీ ప్రకటన మేరకు పాక్‌కుమన దెబ్బను చూపామని అన్నారు. పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాలపై

వివరాలు 2లో




## తెలంగాణలో రానున్న మూడ్రోజులు భారీ వర్షాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మే 30:** రాబోయే మూడ్రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజులు ఆదిలాబాద్, కొమరంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరించింది.

## రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

- కమిషన్ ముందు చర్చించే అంశాలపై కెసిఆర్ చర్చలు
- హరీష్ రావుతో సుదీర్ఘంగా చర్చించిన కెసిఆర్



**తొలి అక్షరం/గజ్వేల్,మే 30:** కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు- చేసిందని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్, హరీష్‌రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పట ివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కాళేశ్వరంపై ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన రిపోర్టును నిర్మాణ

వివరాలు 2లో

## సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

- ఆపరేషన్ సిందూర్‌పై విమర్శలా
- పివోకెను పాక్ అప్పగించింది కాంగ్రెస్ కాదా
- రేవంతక రాహుల్ విమర్శలు దేనికి సూచన
- పాక్‌కు మద్దుతగా మాట్లాడడం దుర్మార్గం
- కవిత వ్యవహారంతో బిజెపికి సంబంధం లేదు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 30:** భారత సైన్యం విజయాన్ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్‌రెడ్డికి అది భాజపా కార్యక్రమంగా కనిపిస్తుందా అని మండిపడ్డారు. మన ఎంపీలు పార్టీలను పక్కన పెట్టి ప్రపంచమంతా తిరుగుతున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేయాల్సి వచ్చిందో

వివరాలు 2లో

## బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

- లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు
- కాళేశ్వరం ప్రపంచ అద్భుతాల్లో ఒకటి
- తొమ్మిదేళ్ల తెలంగాణ విజయంపై కెటిఆర్ ప్రసంగం




**తొలి అక్షరం/హైదరాబాద్,మే 30:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. సదస్సులో.. 'స్థిరమైన వృద్ధితో ప్రపంచ ఆర్థిక రంగాన్ని నడిపించడంలో తెలంగాణ ఎందుకు ముఖ్య' అనే అంశంపై కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు- తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపనాస్యంలో వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీ-ఎస్ ఐపాస్‌తో పెట్టు-బడులను


వివరాలు 2లో



## క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

- పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ

## ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం



## ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

- ప్రజల్లో దయ్యాల గురించి ఆసక్తి
- బిఆర్ఎస్-బిజెపి బంధంపై కవితనే చెప్పారు
- మంత్రి పొంగులేటి ఆసక్తికర వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే 30:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ- కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత

వివరాలు 2లో

# టైరు పేలి బస్సు దగ్ధం

తొలి అక్షరం/సూర్యాపేట,మే 30: సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం సమీపంలోని సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై బస్సు దగ్ధమైంది ఖమ్మం వెళ్తుండగా ప్రైవేటు-ట్రావెల్స్ బస్సు టైరు పేలి మంటలు చెలరేగాయి. అనంతరం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో డ్రైవర్ ఒకరే ఉండటం, బస్సు నుంచి దూకేయడంతో ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# ఒకే విడతలో నీట్ ప్రవేశ పరీక్ష

### - సుప్రీం ఆదేశాలు జారీ

తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 30:నీట్ పీజీ 25 ప్రవేశ పరీక్ష విషయంలో సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ ప్రవేశ పరీక్షను జూన్ 15న రెండు విడతల్లో నిర్వహించి, జులై 15 న ఫలితాలు విడుదల చేస్తామని నేషనల్ ఎగ్జామినేషన్ బోర్డు ( ఎన్ఈబీ) ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వచ్చాయి. పరీక్షను రెండు విడతల్లో నిర్వహించడం వల్ల ప్రశ్నల క్లిష్టత స్థాయి మారి కొందరు విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని ఎన్ఈబీ నిర్ణయంపై ఆందోళన వ్యక్తమైంది.అందుకే దానిని ఒకే విడతలో నిర్వహించేలా బోర్డ్‌ను ఆదేశించాలని కోరుతూ సుప్రీం లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై విచారణ జరిపిన కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. అయితే ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణ కోసం కేంద్రాలు ,సమయం సరిపోదంటూ ఎన్ఈబీ వినిపించిన వాదనను సుప్రీం తోసిపుచ్చింది. జూన్ 15న పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసేందుకు తగిన సమయం ఉందని వ్యాఖ్యానించింది.

# మరోమారు మానవత్వం చాటుకున్న సీతక్క

తొలి అక్షరం/హైదరాబాద్,మే 30:ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో మంత్రి సీతక్క ఎప్పుడు ముందు ఉంటుంది. తన మంత్రి అనే విషయం మర్చిపోయి, ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటుంది. పంజాగుట్ట ÷-లఫ్లైఓవర్‌పై ఓ వాహనదారుడు ఫిట్స్ వచ్చి పడిపోయాడు. ఇదే సమయంలో అటువైపు వెళ్తున్న మంత్రి సీతక్క వెంటనే కాన్వాయ్‌ను ఆపివేసింది. వాహనం దిగి ఫిట్స్ వచ్చిన వ్యక్తి వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవిని పెట్టారు. ఫిట్స్ వచ్చిన వ్యక్తి తేరుకునే వరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు. అతడు తేరుకున్న తర్వాత ధైర్యం చెప్పి ఆస్పత్రికి పంపించిన తర్వాత అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు. మంత్రి సీతక్క స్పందించిన తీరుపై పలువురు అభినందించారు.

# హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం

### - 150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేత

తొలి అక్షరం/హైదరాబాద్,మే 30: హైదరాబాద్‌లో మరో స్టాక్ మార్కెట్ మోసం వెలుగులోకి వచ్చింది. అధిక లాభాల ఆశ చూపి వందల మందిని బురిడీ కొట్టించింది ఓ సంస్థ. కస్టమర్లకు అధిక లాభాల ఆశ చూపి ఏకంగా 150 కోట్లు- కాజేసి రాత్రికి రాత్రే బోర్డు తిప్పేసింది. కుత్బుల్లాపూర్ పరిధిలోని జీడిమెట్ల, చింతల్ లో ఈ ఘరానా మోసం బయటపడింది. పెంగ్విన్ సెక్యూరిటీ- అనే సంస్థ పేరిట బాండ్ ల రూపంలో కస్టమర్లను మోసం చేసింది. ఇన్వెస్ట్ చేసిన రూపాయలకు అధిక వడ్డీతో ఇస్తామని ఆశ చూపించి 1500మంది కస్టమర్ల నుంచి దాదాపు రూ. 150 కోట్లు కొల్లగొట్టిరాత్రికి రాత్రే బిచానా ఎత్తేశారు కంపెనీ నిర్వాహకులు. మోసపోయామని గ్రహించిన బాధితులు కుత్బుల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

# ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

తొలి అక్షరం/హైదరాబాద్,మే 30:ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్‌లోని మధురానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్‌లోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్‌మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



# కాళేశ్వరంపై మరోమారు కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

షామీర్‌పేటలోని ఓ ఫామ్‌హౌస్‌లో ఈటల రాజేందర్, హరీశ్‌రావును కలిశారు. ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్.. మోదీ పార్టీలో ఉన్నారా?కేసీఆర్ పార్టీలో ఉన్నారా? కాళేశ్వరం స్కామ్ నుంచి బయటపడేందుకు ఈటల.. కేసీఆర్‌తో చేతులు కలుపు తున్నారని మహేశ్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు ఏటీఎంలా మారిందని ఆనాడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆ ఆరోపణలను ఈటల నిజం చేస్తారా? లేక కేసీఆర్ తో ఉన్న పాత దోస్తీతో అబద్ధాలు చెప్తారా? ఈటల బీజేపీ మనిషా.. ఎవరి మనిషో విచారణ రోజు బయటపడుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు ఈటల వాస్తవాలు చెప్పాలి. దొంగలుదొంగలు ఊర్లు పంచుకున్నట్లు చేశారని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.భారత్- పాక్ అంశపై స్పందించారు. పాక్‌పై యుద్ధం సరిగా చేయక ట్రంప్‌కు భయపడి.. విరమించుకున్నారని ఆరోపించారు. ట్రంప్ తలదూర్చేందుకు ఎందుకు అవకాశం ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. యుద్ధంలో సాధించింది ఏంటి? కోల్పోయింది ఏంటి? చెప్పే బాధ్యత కేంద్రం మీద లేదా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పాల్సింది పోయి రాహుల్ గాంధీని విమర్శిస్తున్నారని.. ఇందిరమ్మ గొప్పతనం పార్లమెంట్ రికార్డ్స్ చూసి కిషన్ రెడ్డి మాట్లాడాలని కాంగ్రెస్ చీఫ్ మహేష్‌గౌడ్ అన్నారు. ఇందిరమ్మ అసలు సిసలైన ఉక్కుమనిషి అని కొనియాడారని... సర్జికల్ స్ట్రయిక్ సీక్రెట్ దాన్ని కూడా బీజేపీ నాయకులు రాజకీయాల కోసం బయటకి చెప్తున్నారన్నారు. సర్జికల్ స్ట్రయిక్స్ చేసి గొప్పలు చెప్పుకొంటున్నారు.. అప్పట్లో ఇందిరా గాంధీ వందల కొద్దీ సర్జికల్ స్ట్రయిక్స్ చేసినా ఏనాడూ చెప్పుకోలేదని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.. ఇందిరాగాంధీ గొప్పతనాన్ని ఆనాడు వాజ్‌పేయీ కూడా గుర్తించి.. అపర కాళీ అని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. అసలు ఇందిరాగాంధీకి.. మోదీకి పోలిక ఏంటని ప్రశ్నించారు. భారత్-పాక్ యుద్ధం ఎందుకు ఆపారో చెప్పాలని డిమాండ్ చేశారు యుద్ధానికి తాము సంపూర్ణ మద్దతిచ్చామని చెప్పారు. యుద్ధం వాస్తవాలేంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం కేంద్రంపైన ఉందన్నారు. రాహుల్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గట్టిగా బుద్ది చెప్పాం

(మొదటి పేజీ తరువాయి)

అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అలాగే కాశ్మీర్‌లో చేపట్టిన అభివృద్ధి కొనసా గుతుందన్నారు. దీనిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.ఉగ్రదాడులతో ఆపాలనుకుంటే కఠినం గా జవాబిస్తామని హెచరించారు.ఇటీవల చేపట్టి న సైనిక ఆపరేషన్ సమయంలో పాక్‌లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వా త తొలిసారిగా జమ్మూ కశ్మీర్‌లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంత కాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటు-వంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు. జమ్మూ కశ్మీర్‌లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీ-వల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటు-ంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రా లు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.

# రాజకీయ కక్షతోనే కాళేశ్వర కమిషన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థను తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించ కుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్‌బీఎస్ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీ-వల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్‌కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# బిఆర్ఎస్ హయాంలో రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టు-బడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ-కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.దృఢ నాయకత్వం, ప్రజల జీవితాలను మార్చాలన్న చిత్తశుద్ధి ఉంటే అద్భుతమైన ప్రగతి సాధ్యమని తెలంగాణ రాష్ట్రం నిరూపించిందని అన్నారు. తొమ్మిదేళ్ల భారాస పాలనలో తెలంగాణ సాధించిన విజయాలు దేశానికే కాదు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంపద సృష్టించడంతో పాటు-సమాజంలోని అట్టడుగు వర్గాలకు సమానంగా పంచడమే తమ హయాంలో తెలంగాణను దేశంలోనే ప్రత్యేకంగా నిలిపిందని వివరించారు. భారాస హయాంలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విప్లవాత్మక పంథాను అనుసరించి వివిధ రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు, విధానాలపై తన అనుభవాలు, ఆలోచనలను పంచుకున్నారు. కేసీఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి మధ్య అద్భుత సమతుల్యత సాధించిందన్నారు. తమ హయాంలో పాలనను ప్రజలకు చేరువ చేయడంతో పాటు- ప్రభుత్వ జోక్యాన్ని తగ్గించి వ్యక్తుల కంటే విధానాలకే ప్రాధాన్యత ఇచ్చామన్నారు. విప్లవాత్మక మార్పులను ఆహ్వానించడంతో పాటు- నిర్ణయాధికారాన్ని వికేంద్రీకరించడమే తెలంగాణను మిగతా రాష్ట్రాల కంటే ప్రత్యేకంగా మార్చిందని తెలిపారు. ఇంజనీరింగ్ అద్భుతంగా చెప్పుకొనే చైనాలోని త్రీ గోర్జెస్ డ్యామ్‌కు సరిసమానమైన ప్రాజెక్టు తెలంగాణలోని కాళేశ్వరం అని వివరించారు. ప్రతి సీజన్‌కు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నామని... అన్ని రకాల అనుమతులను తీసుకొని, నిర్వాసితులకు సరైన పరిహారం ఇచ్చి కేవలం మూడేళ్లలోనే ప్రాజెక్టును పూర్తి చేసి దేశం మొత్తం నివ్వెరపోయేలా చేశామని పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలో దేశంలోనే తొలిసారి కోటి ఇళ్లకు మిషన్ భగీరథతో సురక్షిత మంచినీటిని అందించినట్లు- వివరించారు.

# ఆ దయ్యాలు ఎవరో కవితే చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ- కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీ-ఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# సైన్యం సాహసాన్ని తక్కువ చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచానికి చెబుతున్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..అసలు పీవోకేను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు?. కాంగ్రెస్ కారణంగానే పీవోకే అంశం రావణ కాష్టంగా రగులుతూనే ఉంది. ఉగ్రవాదులు దాడి చేస్తే గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లాగా సంతాపాలతో సరిపుచ్చుకోలేదు. పాక్ భూభాగంలోకి వెళ్లి మరీ సర్జికల్ స్ట్రయిక్ చేసింది మోదీ సర్కారు. పహల్గాం దాడి తర్వాత పాకిస్థాన్‌కు ఎలా నరకం చూపించామో ప్రపంచం చూసిందని కిషన్‌రెడ్డి అన్నారు. సైన్యం విజయాన్ని రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గం అన్నారు.. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'మన పాకిస్థాన్' అని అన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మనస్సులో ఏముందో అదే బయటకు వచ్చిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఈ జన్మలో ప్రధాని అయ్యే అవకాశం లేదని పేర్కొన్నారు. అసలు పివొకెను పాకిస్థాన్‌కు ఎవరు ఇచ్చారు అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వల్లే పివొకె అంశం ఇంకా రావణ కాష్టంగా రగులుతూనే ఉందని అన్నారు. ఉగ్రవాదులు దాడి చేస్తే.. గత కాంగ్రెస్ ప్రభుత్వాల్లా సంతాపాలతో సరిపుచ్చుకోలేదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆపరేషన్ సిందూర్, కాల్పుల విరమణపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశ ప్రజలు కోరుకున్నారు.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదులకు ప్రధాని మోదీ తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం అయ్యాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను భారత సైన్యం స్పష్టంగా వివరించిందని.. ఇది ఎవరికీ తెలియకుండా జరిగింది కాదని పేర్కొన్నారు. భారత్ తమపై దాడులు చేసిందని పాక్ ప్రధాని కూడా ప్రపంచ దేశాల ముందుకు ఒప్పుకున్నారని.. కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, రాబర్ట్ వాద్రా ఈ విషయంలో వితండవాదం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రాహుల్, రాబర్ట్ వాద్రా, రేవంత్‌రెడ్డి.. ముగ్గురూ దేశ సైనికశక్తిని తక్కువ చేసి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం విజయాన్ని సీఎం రేవంత్ రెడ్డి తక్కువ చేసి మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఏం సాధించారని తిరంగా ర్యాలీలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు.. సైన్యం విజయాన్ని తిరంగా ర్యాలీ పేరుతో దేశమంతా పండుగ చేసుకుంటుంటే రేవంత్ రెడ్డికి అది బీజేపీ కార్యక్రమంగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. తిరంగా ర్యాలీలు బీజేపీ జెండాతో కాదని.. జాతీయ జెండాలతో నిర్వహిస్తున్నామని కౌంటర్ ఇచ్చారు. తిరంగా ర్యాలీ రాజకీయ కార్యక్రమం కాదని అనేక సార్లు చెప్పామని గుర్తు చేశారు. 1971లో భారత సైన్యం లాహోర్ వరకు వెళ్లితే.. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆర్మీని తిరిగి వెనక్కి పిలిపించారని ఆరోపించారు. అప్పట్లో 91 వేల మంది పాక్ సైనికులను భేషరతుగా విడుదల చేశారని అన్నారు. కిషన్‌రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అంశంపై స్పందించారు. బీజేపీపై కవిత ఆరోపణలు చేయడం ఏంటి? కవిత ఎందుకు జైలుకు పోయింది? వాళ్లకు ఉన్న క్రెడిట్ ఏంటి? అని ప్రశ్నించారు. ఇది డాడీ డాటర్, సిస్టర్ బ్రదర్ సమస్య అని స్పష్టం చేశారు. అది ఓ డ్రామా.. వాళ్ళ డ్రామాలో తాము భాగస్వామ్యం కాదలచుకోలేదని తెలిపారు. ఆ సమస్య పార్టీ అంతర్గత, ఫ్యామిలీ అంతర్గత సమస్య కావొచ్చు.. తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని.. కవిత ఎపిసోడ్ పై ఎవరు.. ఏ పార్టీ స్పందించొద్దన్నారు.. మా పార్టీ నేతలు కూడా ఇలాంటి అంశంపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. అది అధికారం, ఆస్తి కోసమో జరుగుతున్న ఘర్షణ.. దాన్ని రాజకీయ, తెలంగాణ అంశంగా చూడొద్దని కిషన్‌రెడ్డి తెలిపారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిపారో? డాడీ కేసీఆర్ బయట పెట్టాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ ఓ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఆ కంపెనీలో వీరంతా డైరెక్టర్లు, వాళ్ల మధ్యలో ఆస్తుల కొట్లాట. లేక అధికార ఘర్షణలపై మేము ఎందుకు మాట్లాడాలి? తెలంగాణ ప్రజలకు సంబంధించి విషయం వస్తే తప్పకుండా మాట్లాడుతాం అని కిషన్ రెడ్డి అన్నారు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

### • పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ



తొలి అక్షరం/పాట్నా,మే 30: ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డులు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెద్దాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ. 1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా జరిగిన ఏడు మ్యాచ్‌ల్లో మెరుపులు సృష్టించాడు. 36 సగటు-తో 252 పరుగులు, 206.55 స్ట్రయిక్ రేట్‌తో యశస్వి జైస్వాల్‌తో బలమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈక్రమంలో ప్రధాని మోడీ సూర్యవంశీని అభినందించారు. మంచి భవిష్యత్ ఉందని, ఇలాగే ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## మరిపెడలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే రామచంద్రు నాయక్






తొలి అక్షరం/మరిపెడ మే30: మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోనీ ఆడిటోరియంలో వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు పంపిణీ చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ సీఎం రిలీఫ్ ఫండ్ ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ రాజీవ్ యువ వికాసం లాంటి కార్యక్రమాలు ప్రారంభం చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు ఎలా కట్టుకోవాలి వాటికి కావలసిన సదుపాయాలు సౌకర్యాలు కండిషన్ల గురించి క్లుప్తంగా ప్రజలకు వివరించారు కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా చేస్తుంది కొంచెం అటు ఇటు అవడం సహజం కానీ అల్టిమేట్ గా అది చేసి తీరుతాం అన్నారు ఇదేవిధంగా మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల నుంచి అర్హులైనటువంటి వారికి వారి చెక్కులను ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను వారి గ్రామ నాయకుల ఆధ్వర్యంలో అందించారు అదేవిధంగా గుండెపుడి గ్రామానికి చెందిన రేఖ ధనమ్మ వడ్లకొండ నాగమణి అనే మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేశారు అలాగే గౌడన్నలకి కిట్లు కూడా అందజేశారు అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ రాబోయే సంస్థ గత ఎన్నికలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు గ్రామాల్లో నాయకులందరూ బాధ్యతగా పనులు చేసుకుంటూ సర్పంచ్ ఎంపీటీసీ ఎలక్షన్లలో మంచి మెజారిటీతో గెలిచే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలమల్లు ఎంపీడీవో అరుణ ఎంఈఓ అనితా దేవి గుండెపుడి గ్రామ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం వెంకట్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరబోయిన ఉప్పలయ్య గడ్డం దామోదర్ రెడ్డి రేఖ శ్రీను బై రోజు నాగేంద్ర చారి రేఖ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

- కళ్యాణ లక్ష్మి,షాద్ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఇల్లందు శాసనసభ్యులు, బయ్యారం సింగిల్ విండో చైర్మన్





తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 30: బయ్యారం మండల కేంద్రం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి,షాద్ ముబారక్ చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ 45 చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 61 మొత్తం 106 మంది లబ్ధిదారులకు 61 లక్షల 95 వేల 836 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అనంతరం ఆపరేషన్ సింధూరు లో పోరాడి వచ్చిన భరతమాత ముద్దుబిడ్డ, వీర జవాన్ ఎస్.కె అజహర్ ని, వారి తల్లిగారైనా యాకుబ్ బి ని స్వయంగా వారి ఇంటికి వెళ్లి ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి బిడ్డను కన్నా తల్లిదండ్రులు చాలా గొప్పవారని, మనం ప్రశాంతంగా ఉన్నామంటే జవాన్లే కారణమని, అజార్ తల్లిదండ్రులు చాలా అదృష్టవంతులని ఈ రోజు దేశము అంతా గర్వపడుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, కసనబోయిన శ్రీనివాస్, జూలకంటి సీతారాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, కిషన్ నాయక్, ఎమ్మార్వో నాగరాజు, ఎంపీడీవో విజయ, సీఐ రవికుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి, కిషన్ నాయక్, రాము నాయక్, ఇల్లందు యువజన అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్, రాస మల్ల నాగేశ్వరరావు, పగడాల శ్రీనివాస్, ఎస్ కే బాబా, వీరబోయిన సంపత్, సుమన్, నాగరాజు, బొమ్మ కంటి రాంబాబు, సాయి,మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ పరిపాలన అధికారి పోస్టుల అర్హత



తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 30:మహబూబాబాద్ జిల్లాలో గ్రామ పరిపాలన అధికారి పోస్టులకు (జీపివో) 130 మంది హాజరు కాగా (నూట పదిమంది) అర్హత సాధించారు, జిల్లా వ్యాప్తంగా (103) అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఈరోజు పూర్తి అయ్యింది. ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన తర్వాత వారికి గ్రామాలకు కేటాయించబడునని,అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. బ్రహ్మాచారి తెలిపారు,ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపంపిణీ వ్యవస్థలో పారదర్శకత పాటించాలి..

- రేషన్ డీలర్ల సమీక్ష సమావేశంలో తహసిల్దార్ నరేష్ ...



తొలి అక్షరం/ నెల్లికుదురు ఏప్రిల్30: ప్రజా పంపిణీ వ్యవస్థ,రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని తహశీల్దార్ సి,హెచ్.నరేష్ సూచించారు.శు క్రవారం స్థానిక తహసీల్ కార్యాలయం తహసీల్దార్ నరేష్ అధ్యక్షతన జరిగిన రేషన్ డీలర్ల సమీక్షా సమావేశం మాట్లాడుతూ, రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పాటించాలని, రేషన్ సరఫరా నిరాటంకంగా జరగాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు సరైన బరువుతో అందించాలని కోరారు. రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడి బియ్యం ను పక్కదారి పట్టించినట్లయితేతై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన డీలర్లను హెచ్చరించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో నాయబ్ తహశీల్దార్ టి. తరంగిణి వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్‌ను ఆకస్మికంగా సందర్శించిన డిఆర్డిఓ





తొలి అక్షరం/నెక్కొండ మే 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో వరంగల్ జిల్లా డి ఆర్ డి ఓ కౌసల్య దేవి సాయంత్రం నెక్కొండ మండలం ఆకస్మికంగా సందర్శించినారు. నెక్కొండ మార్కెట్ యార్డ్ నందు మార్కెటింగ్ సెంటర్ సందర్శించి రైతులతో మాట్లాడినారు. వారి ధాన్యం తేమ శాతం దగ్గరుండి వేరేఫై చేసినారు. వర్షాలతో ఇబ్బంది పడుతున్నట్లు రైతులు విన్నవించుకున్నారు. ఇంకా మూడు లోడ్స్ వెళ్తే సెంటర్ క్లోజ్ అయ్యే అవకాశం ఉన్నది. వర్షం వస్తే రైతులు ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపినారు.రైతులకు సరిపోయే విధంగా టార్పాలిన్లు అందించాలని, సెంటర్ ఇంచార్జి లను ఆదేశించారు.అనంతరం స్కూల్ పిల్లల యూనిఫార్మ్స్ స్టిచ్చింగ్ పూర్తి అయినవాటిని పరిశీలన చేసినారు.జూన్ 2 న స్కూల్స్ కీ అందజేయుటకు సిద్ధంగా ఉండాలని తెలిపినారు. డిపిఎం భవాని , ఏ పీ ఎం శ్రీనివాస్ , సీసీలు రవీందర్,ఏకంబ్రం, వెంకటయ్య, శ్వేత, యమున, సమత, సరిత, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంచే ఆమోదం పొందిన విత్తనాలనే విక్రయించాలి..

- డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు



తొలి అక్షరం/నెల్లికుదురు ఏప్రిల్ 30: ప్రభుత్వం చే ఆమోదం పొందిన విత్తనాలనే రైతులకు విక్రయించాలని డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు డీలర్లకు సూచించారు.శుక్రవారం స్థానిక రైతు వేదికలో మండల విత్తన,పురుగు మందుల డీలర్ల అవగాహన సదస్సు మండల వ్యవసాయ,పోలీస్ శాఖ సయుక్త ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రతి విత్తన ఎరువు పురుగుమందుల డీలర్లు విత్తనాలు ఎరువులు ఎక్కించేటప్పుడు స్టాక్ రిజిస్టర్లు బిల్లులు సక్రమంగా నిర్వహించాలని షాపు యందు తాగుబోతులు ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని ప్రతి రైతుకు తప్పకుండా పూర్తి వివరాలతో కూడిన బిల్లులు ఇవ్వాలని కోరారు ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీ విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి యాస్మిన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆమోదం పొందని విత్తనాలు విక్రయించినట్లయితే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నరేష్ మాట్లాడు తూ,రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని,నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాడం జరుగుతుందన్నారు.ప్రొబేషనరీ ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు తారసపడినా అనుమతిలేనిది బిటి ,3 పత్తి విత్తనాలు అమ్మినట్లయితే వ్యవసాయ అధికారి పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహకార సంఘం నిర్వాహ కులు,ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం నిర్వాహకులు మండలంలోని ఎరువులు,విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.







## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు

తొలి అక్షరం/నెక్కొండ మే 30: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వివిధ విత్తన ఎరువుల షాపులను వ్యవసాయ శాఖ జిల్లా విత్తన టాస్ఫోర్స్ బృందం ఏ డి ఏ కె,దామోదర్ రెడ్డి మరియు పోలీసు శాఖ నర్సంపేట ఏ సి పి రవీందర్ రెడ్డి ,నెక్కొండ సి ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెక్కొండ మండలం కేంద్రం లో విత్తన షాపులను తనిఖీ చేయడం జరిగింది. విత్తన బిల్ బుక్స్, రైతు వారి విత్తన రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, విత్తన నిల్వల ను పరిశీలించి, రైతులకు అమ్మకాలు చేయు విత్తనాలకు సంబంధించి న అన్ని డాక్యుమెంట్లు ను సమగ్రం గా నిర్వహించాలని,విత్తన డీలర్లు కు తెలిపారు, రైతులు విత్తన బిల్లులు ను పంట పూర్తి అయ్యే వరకు భద్రపరచుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు సిహెచ్, గోపాల్ రెడ్డి మరియు ఏ, నాగరాజు పాల్గోన్నారు.

## మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌ను పరిశీలించిన ఎంపీ పోరిక బలరాం నాయక్





తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 30: రైల్వే స్టేషన్ పనుల్లో జరుగుతున్న జాప్యంపై అధికారులను అడిగి తెలుసుకొని, పనుల్లో వేగం పెంచాలని ఆదేశించడం జరిగింది. అనంతరం మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పలు సమస్యలపై రైల్వే జీఎం తో ఫోన్ లో మాట్లాడారు.వారితో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు గూగులోత్ వంశీ నాయక్,మాలోత్ అరుణ్ నాయక్,విక్రమ్,హాసేన్,ముజ్జు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా”భూక్య మురళీ నాయక్

తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 30: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు సుందరయ్య నగర్ నందు రాష్ట్ర ఎస్టి సెల్ నాయకులు గుగులోతు వెంకట్ నాయక్ సహోదరుని కుమారుడు చి” గుగులోతు సంతోష్ వివాహం చిఎలఎఎసౌఎవెన్నల తో జరిగిన వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాఎమురళీ నాయక్, డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు బోడ రవి,మాజీ వార్డ్ కౌన్సిలర్ పోతరాజు రాజు,మహిళా జనరల్ సెక్రటరీ విజయలక్ష్మి,కాంగ్రెస్ నాయకులు సంపంగి రాంచంద్రు,దేవుడు,శంకర్ యువజన నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా శ్రీ సాయి కన్వెన్షన్ హాల్ జరిగిన బుగ్గ పద్మ - శ్రీశైలంల కూతురు హారిక - శివశంకర్ ల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి. వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు ఉన్నారు.

## మృతురాలు కుటుంబనికి ఆర్థిక సహాయం అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాసాన్ పల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పాలడుగు యాదమ్మ భర్త లక్ష్మయ్య కుటుంబానికి గ్రామ యువకులు 27,300/-రూ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేమిడి రవికుమార్, బత్తిని స్వామి, పాలడు యాదగిరి (ఉపాధి హామీ పథకం ఏఫ్ఏ),లగ్గాని నవీన్, మహంకాళి నరేష్, బొట్ల శివకుమార్, పాలడుగు నరసింహ, పాలడుగు స్వామి, పాలడుగు దేవా, మహంకాళి హితేష్, పాలడుగు సాయి, ఉడుగుల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీ సభ్యులుగా నియామకమైన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** తొలి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సభ్యుడిగా నియమకమైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి శు భాకాంక్షలు తెలిపిన పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, ఆత్మకూరు(ఎం)తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, తాజామాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా,మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్, నాయకులు జన్నాయికోడే యుగేందర్, పోతగాని మల్లేశం గౌడ్, దొంతరబోయిన భాస్కర్, తదితరులు తెలిపిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఐదవ వార్డులో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా ఆలేరు అభివృద్ధి పనుల వాల్ పోస్టర్ని ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట టౌన్ అధ్యక్షులు బందారపు బిక్షపతి గౌడ్, యాదగిరిగుట్ట టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ సలాం సయ్యద్, కార్యదర్శి ములుగు నరసింహ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

● అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 30:** పదవ తరగతి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, అదనపు కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్ పట్టణం జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు లో పరీక్షా కేంద్రం కలదని, జూన్ 03 తేదీ నుండి 13 వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షా కేంద్రంలోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్స్ క్యాలిక్యులేటర్ తదితర వస్తువులను అనుమతించబడవని తెలిపారు,పరీక్ష జరుగు సమయంలో ఆ ప్రాంతంలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని, 144 సెక్షన్ విధించడం జరుగుతుందన్నారు, పరీక్షా కేంద్రంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ సిబ్బంది సానిటేషన్ చేయాలని,విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని,అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని ఆయన కోరారు,ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, ఏసిజి శ్రీరాములు,రూరల్ సీఐ, స్థానిక తాహసిల్దార్ ఆర్టీసీ డిఎం శివప్రసాద్, పోస్ట్ ఆఫీస్ సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్యం పట్ల అవగాహన లేని వ్యాఖ్యలపై ఒక మాజీ సైనికుడి స్పందన

● ఆపరేషన్ సింధూర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 30:** దేశ రక్షణకారుల త్యాగాలను అవమానించడమే కాదు - దేశభక్తిని తేలిగ్గా తీసుకునే చర్యగా మేము భావిస్తున్నాము. ఈవిషయాన్ని నేను, బీజేపీ షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడిగా మాత్రమే కాదు - ఒక మాజీ సైనికుడిగా తీవ్రంగా ఖండిస్తున్నాను. దేశ భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టే సైనికులపై ఆరోపణలు చేయడం, కేవలం అజ్ఞానం కాదు ఎ జాతి పట్ల అసమ్మాన్యతను చూపించే మాటలుగా భావించాలి. ఒక సైనికుడు మైదానంలో అడుగు వేస్తే, వెనుక అతని దేశమంతా నిలబడాల్సిన అవసరం ఉంది. కానీ, కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే పట్టుదల కనిపించలేదు. 1947లో పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో జవహర్లాల్ నెహ్రూ చేసిన చారిత్రక పొరపాటు వల్లే దేశం ఈరోజు కూడా కశ్మీర్ సమస్యను ఎదుర్కొంటోంది. అనంతర దశాబ్దాల్లో కాంగ్రెస్ పార్టీ ఏనాడూ పిఒకేను తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేయలేదు. కానీ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే భారతదేశం తొలిసారిగా శత్రుదేశాలపై సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ ఎయిర్ స్ట్రైక్స్, మరియు తాజా ఆపరేషన్ సింధూర్ వంటి ఘన విజయాలు సాధించింది. ఇవన్నీ రాజకీయ ప్రయోజనాల కోసమా? కాదు. ఇవి దేశ రక్షణ కోసం తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయాలు. రేవంత్ రెడ్డి, దయచేసి గమనించాలి ఎ దేశాన్ని రక్షించే వారికి విమర్శలు చేయడం మన బాధ్యత కాదని. దేశాన్ని మించిన పదవి లేదని గుర్తుంచుకుని, చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి. లేదంటే, ఇది కేవలం మాటల తప్పు కాదు ఎ దేశానికి వ్యతిరేకంగా తీసిన ఓ హానికరమైన పంథా అవుతుందని హరి భూషణ్ పటేల్‌మాజీ సైనికుడు మరియు బీజేపీ షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు.

## నిరుపేద వేల్పుల మల్లయ్య దహన సంస్కారాలకు 5,000/- రూపాయలు ఆర్థిక సాయం

● అందజేసిన కీ.శే ఇంజ (బక్క) నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ ఇంజ నరేష్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికీ చెందిన నిరుపేద అయిన వేల్పుల మల్లయ్య ఒంటరిగా ఉంటూ అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం కీర్తిశేషులు ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఇంజ నరేష్ 5,000/-రూపాయలు అంత్యక్రియల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే బీర్ల ఫౌండేషన్ నుంచి వచ్చే బియ్యాన్ని కూడా వారి కుటుంబానికి త్వరలో అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ,ఇంజ శ్రీరాములు, ఇంజ స్టీవెన్,చేర్యాల నాగయ్య, ఇంజ బాబు,చేర్యాల నరేష్, చేర్యాల వినోద్,ఇంజ నర్సయ్య, ఇంజ దాస్,చేర్యాల లక్ష్మయ్య, వేల్పుల స్వామి,వేల్పుల వెంకటేష్ ,వెల్పుల కర్ణాకర్, వేల్పుల జేయంత్,ఇంజ బాబూరావు,వేల్పుల సంజయ్ , ఇంజ బబ్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, సుధాకర్, రఘు, ఇతర కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## నిరంతరం కార్మిక పక్షం సిఐటియు

● సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 30:** సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరించిన కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులు కష్టజీవుల కోసం 1970 మే 30న సిఐటియు ఏర్పడి సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులకు కూలి రేట్లు పెరగాలని జీతాలు పెరగాలని పని భద్రత కల్పించాలన్న పని గంటలు తగ్గించాలన్న పెట్టుబడి దార్లు, బడా భూస్వాములు మెడలు వంచి కార్మికులకు అండగా ఉండే కార్మిక సంఘమే సిఐటియు అని అన్నారు. రోజురోజుకి కార్మికుల పైన ఎన్నొన్నో నిర్బంధాలు వచ్చినా ఎదురొడ్డి పోరాడినటువంటి సంఘమే సి ఐ టీ యు అని ఆయన కొనియాడారు. కార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ నాటి నుండి నేటి వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సిఐటియు సంఘం ఎప్పుడూ కార్మికులకు తోడుగా ఉంటుందని అలాగే కార్మిక కర్షకులు కూడా సంఘం బలోపేతానికి తోడ్పడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకన్న, బానోత్ రవి, శ్రీను, హేమ, ప్రసాద్, రవి, వీరస్వామి, వెంకన్న, సేవ్య, నవీను, రాజు, మురళి, మోహన్ తదితరులు పాల్గొన్నారు..

## అమ్మా మైసమ్మ తల్లినీ చల్లని చూపులు షాద్నగర్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి తల్లి

● పత్తేపూర్ మైసమ్మతల్లి సన్నిధిలో షాద్ నగర్ పట్టణ న్యాయవాదులు



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 30:** మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట్ మండలం పత్తేపూర్ మైసమ్మ తల్లి దేవాలయంలో షాద్నగర్ పట్టణానికి చెందిన న్యాయవాది చెక్కల శ్రీనివాసమూర్తి తన అభీష్టం మేరకు నిర్వహించిన పూజా కార్యక్రమాలలో మరియు అమ్మవారి మొక్కులో షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యాయవాదులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాలలో షాద్నగర్ పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, సీనియర్ న్యాయవాది ఇంజమూరి నర్సింలు, గంతల నాగరాజు, రేవల్లి విజయ్ కుమార్ గౌడ్, కంచుకోట మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతికంఠం పూర్ణచందర్ రాజు - హేమలత రాజు దంపతులకు సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ మాజీ ఎంపిపి ప్రతికంఠం పూర్ణచందర్ రాజు - ప్రతికంఠం హేమలత రాజు దంపతులను హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన భట్రాజు పురస్కారాల ప్రదానోత్సవంలో ఘనంగా సత్కరించారు. వీరు ఆత్మకూరు (ఎం)మండల కేంద్రం సర్పంచులుగా పనిచేసారు. అనేక పదవులు నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్ర భట్రాజు సంఘం ప్రధాన కార్యదర్శిగా పూర్ణచందర్ రాజు,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ప్రతికంఠం హేమలత రాజు పనిచేయుచున్నారు. వీరు ఇరువురు రాష్ట్ర సంఘానికి చేస్తున్న సేవలను గుర్తించి హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత నలభై సంవత్సరాలుగా ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నామని తెలిపారు. మా సంఘాన్ని ముందుకు తీసుకు వెళ్ళటానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు ,రాళ్ళబండి కృష్ణమోహన్ రాజు, పుల్లమ రాజు, నరసింహా రాజు ,బాపిరాజు,విజయ రామరాజు, అరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల ఐదు నెలల జీతాలు వెంటనే ఇవ్వాలి

**• ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల 5 నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని ధర్నా... • మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావుకు వినతి .. • జీతాలు వెంటనే ఇవ్వాల్సిందే: బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్..**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 30:** ఏఐటీయూసీ ఆధ్వర్యంలోమున్సిపల్ స్టాఫ్, ఔట్సోర్సింగ్ యూనియన్ కార్మికుల జీతాలు చెల్లించాలని మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజయ్ సారధి రెడ్డి. రేషపల్లి నవీన్,మున్సిపల్ కార్మిక నాయకులు పుచ్చకాయల రమణ, పుచ్చకాయల మధుసూదన్ లు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల జీతాలు 5 నెలల నుండి పెండింగ్లో ఉన్నవి తక్షణమే ఇవ్వాలన్నారు. జీతాలు రాక ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో ఒకసారి ఆలోచించాలి అన్నారు జీతాలు లేక జీవనోపాధి గడవక ఇంటికి కిరాయిలు, పిల్లల చదువులకై జీతాలు రాక అప్పులు చేయవలసిన పరిస్థితి వస్తుందన్నారు. తక్షణమే ఐదు నెలల జీతాన్ని ఇవ్వాలన్నారు. ప్రతినెల జీతాలు ఇస్తే కార్మికులు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి రాదన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాన్ని కల్పించాలన్నారు, ప్రమాదవశాత్తు కార్మికులకే ఏదైనా ప్రమాదం జరిగితే డిస్పెన్సినరీ హాస్పిటల్ అందుబాటులో లేక వేరే ప్రాంతానికి పోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. డిస్పెన్సరీ హాస్పిటల్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో. రైన్ కోట్లు బూట్లు,గ్లౌజెస్, సేఫ్టీ పరికరాలనుకార్మికులకు అందివాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన అంగవైకల్యం చెందిన 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలన్నారు .పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను తక్షణమే మంజూరు చేసే విధంగా మున్సిపల్ అధికారులు, జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేయక తప్పదు అన్నారు. కార్యక్రమంలో పెరుగు కుమార్,మంద శంకర్,వెంపటి రాములు, లింగాల విజయ్,పుల్లూరి నాగేశ్వరరావు,జోగు శ్రీను, మంద ఆదాం,జెల్లె నవీన్, తప్పెట్ల మల్లికాంబ,దాసరి రవి,చెడిపాక అచ్చమ్మ,మందుల ఆదాం,. దాసరి రామ్మూర్తి.పుచ్చకాయల జగన్.అర్చన.రమ.జినుక వీరన్న శ్రీధర్ ప్రవీణ్. పాల్గొన్నారు.



## బిజెపి మండల నూతన కార్యవర్గం ఏర్పాటు చేసిన మండల అధ్యక్షుడు జి కాశీనాథ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన శుక్రవారం మండల సమావేశం జరిగింది. ఈ మండల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఏర్పాటు అయిన కార్యవర్గం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బొట్టు అబ్బయ్య, తుమ్మల మురళీధర్ రెడ్డి, గుజ్జ సోమ నరసయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంద్రారెడ్డి, భూత్ అధ్యక్షులు రేగటి మచ్చగిరి, లోడ్ వెంకటయ్య, బబ్బురి వీరస్వామి లోడి బద్రి, బిజెపి నాయకులు బండారు సత్యనారాయణ, ఎరకల వాసుదేవ్, సాయిరెడ్డి చంద్రారెడ్డి, నరసింహ, మేడి సాగర్, గజ్జెల్లి మధు,మజ్జిగ నరేష్, గుర్రం చైతన్య, గాదని కృష్ణమూర్తి, బీజేవైఎం నాయకులు బండారు సాయి, బొజ్జ పవన్, ఆకుల రవీందర్, పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవిపై ఆశావాహుల కలలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే3:** సర్పంచ్ పదవిపై ఆశావహుల కలలు కంటూ పోటీకి దిగేందుకు ప్రయత్నాలు చేస్తున్న అభ్యర్థులు తెలుసుకోవాల్సిన విషయాలు ఏమిటి అంటే గొప్పలకు పోయి అప్పుల పాలవుతూ తిప్పల పడుతున్న కొంతమంది రాజకీయ ఆశావాహుల కన్నీటి గాధ. పైసా ఖర్చు చేయనిదే అనుచరులు వెంటరారు,సంవత్సరాల కొద్ది సాధిన.. ఒక్కరోజు పెట్టకపోతే.. వాడి నాయకుడు.. బతుకు బస్టాండ్. ఖద్దరు వెనుక కన్నీటి వ్యథ లెన్నో. సర్పంచ్ ఎన్నికలపై గ్రామాల్లో జోరుగా చర్చ..!!చిన్న గ్రామపంచాయతీ అయితే 15 నుండి 25 లక్షలు, పెద్ద గ్రామపంచాయతీ అయితే 50 నుండి 60 లక్షలు ఖర్చుపెట్టి సర్పంచ్ గా గెలిచాక..కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అరాకొర నిధులతో బుగ్గలు (వీధి దీపాలు) వేయడం,చెడిపోయిన బోర్లనూ రిపేర్ చేయడం, ఉన్న నిధులతో సీసీ రోడ్ వేయడం అదనంగా బోర్లు వేయించడం మోరీలు తీయడం...రాష్ట్ర ప్రభుత్వం నుండి అభివృద్ధికి నిధులు రాక పొద్దుగాల 6 గంటలకు లేసి తయారు అయ్యి...ఎమ్మెల్యే ఇంటికి పోయి రాత్రి పది దాకా ఎమ్మెల్యే ఏ ఊరికి ప్రోగ్రామ్ ఉంది అంటే ఆ ఊరికి పోయి రోజు మొత్తం ఛాయల మీద, సమోసల మీద బతికి రాత్రి పదింటికి ఇంటికి వచ్చి బుక్కె డంత బువ్వ తిని మళ్ళీ తెల్లారి లేచి మల్ల గట్లనే పొంగ పొంగ ఎమ్మెల్యే అబ్బా...ఈ సర్పంచ్ మనోడే మన వర్గమే మన అభిమానే అని ఏ రెండు ఏండ్లకో,మూడు ఏండ్లకో ఒక్క పని ఇస్తే దానికి డిఈ(3%), ఏఈ(5%)ఈఈ(2%) అన్నీ ఐయినంక ఎంబి తీసుకోని గ్రామ కార్యదర్శికి చెక్ కొరకు పోతే 3% నుంచి 6% వరకు డిమాండ్ చేసి తిప్పి తిప్పిపై పర్సంటెజి తీసుకోని చెక్ రాసుకొని ఎస్ టి ఓ కు పొతే దానికి ఫ్రీజింగ్ ఎప్పుడు వస్తాయో తెలువదు....కమిషన్ ఇచ్చి ఒక్క పని సీసీ రోడ్ లేదా ఇంకా ఏదైనా చిన్న పని ఇస్తే దానికి పైసలు బయట నుండి రెండు రూపాయలు కొన్ని గ్రామాల్లో అయితే రూ 5 కు వడ్డికి తెచ్చి ఆ పని చేపించినాక ఆ పని మొత్తం అయ్యాక ఆ పని పైసల కోసం



మళ్ళీ ఆఫీసుల చుట్టూ తిరిగి ఏడాదికో వాడిని, వీడిని బతిమిలాడి చేసిన పని పైసలు మంజూరు చేస్కొని మిత్తి తెచ్చిన కాడా కట్టంగా సర్పంచికి మిగిలేది ఎం లేదు. ఇక 5 ఏళ్లలో వచ్చే పండగలకు నవరాత్రులకీ తెల్లారితే ఎవరు ఏమీ అడుగు తారో తేలువది, సచ్చిన సర్పంచ్ బతికినా సర్పంచ్ అలుమగలు కోట్లాడుకున్న సర్పంచ్ పండుగలకు లైట్లు, కనీస వసతులు ఏర్పాటు చేపించడం కోసం జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం వాటికి సంబంధించిన బిల్ వస్తే తీసుకోవడం లేకపోతే వదిలెయ్యడం.. తర్వాత ఊరిలో ఉన్న సర్పంచ్ వ్యతిరేక వర్గం వాళ్ళు చేసే తీట పనులు అనగా సర్పంచ్ ల మీద కేసులు పెట్టించడము. వీధి దీపాలు పగల గొట్టడం, నల్లాల బావి మోటార్ కాలబెట్టడం.. బజారులో మంచి మోరం పోయలేదని పిర్యాదు చేయడం లాంటివి వల్లవాటికి కూడా జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం మళ్ళీ రాత్రి ఎవడో ఒకడు తాగి వచ్చి కావాలని సర్పంచిని కుక్క బూతులు తిట్టడం ఇవన్నీ భరిస్తూ... ప్రభుత్వం నుండి పైసలు రాక భూమి ఉన్నోడు భూమి అమ్ముకొని, భూమి జాగా ఆస్తులు లేని వాడు ఎం పని చేస్తలేడు అని జనం చేతిలో తిట్లు తినుకుంటు బతుకుతున్నారు... ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ సర్పంచుల రోజువారి 5 ఏళ్ల జీవితం. పరిస్తితి ఇలాగే ఉంటే యువత రాజకీయాల్లోకి ఎలా వస్తది వ్యవస్థలో మార్పు ఎలా తెస్తది. డబ్బులు తీస్కొనిది జనం ఓటు వెయ్యరు.కమిషన్ తీస్కొనిది ఏఈ, డీఈ, ఈఈ ఎంబీ ఇవ్వరు. ఎంబి తెచ్చినంక గ్రామ పంచాయతి కార్యదర్శికి ఉపసర్పచి సిగ్నేచర్ చెక్ పైన పెట్టాలంటే 2% నుంచి 4% వరకు ఇవ్వాలి.. మల్లి ఉపసర్పంచికి 5% ఇవ్వాలి, అప్పుడప్పుడో, పండుగకో, ఎంపీఓ, ఎంపిడిఓ లకి కూడా ముట్టే జెప్పాలే లేకపోతే పల్లెప్రగతిలో మార్కులు ఎయ్యడు.గీసొంటి పరిస్థితిలు పెట్టుకొని ఎలా ఒక ఆత్మభిమానం ఉన్న వ్యక్తి ప్రస్తుత రాజకీయాల్లోకి రాగలడా..? ఇది ప్రస్తుతం రచ్చబండ వద్ద పల్లెల్లో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నాయకుల నోట మాటలు.. లోకం గుస,గుస నిజం నిప్పులాంటిది. పనులు చెయ్యకపోతే అధికారులు సస్పెండ్ చేస్తామని బెదిరింపులు, వేధింపులు... ఈ బెదిరింపులకు, వేధింపులకు పధివి పోతాదని భయంతో, బాధతో,పరువు పోతాదాని అప్పులు తెచ్చి పనులు చేసి, అప్పుల వాళ్ళకి అప్పులు కట్టలేక మిత్తిలు కట్టలేక కుటుంబాలకు దూరంగా,ఇటు గ్రామంలోని ప్రజలతో ఉన్నట్టు లేక కుటుంభంతో ఉన్నట్టు లేక అప్పుల్లోల్లకు సమాధానము చెప్పలేక మెంటల్ టెన్షన్ లతో షుగర్లు, బీపీలతో అగమై తిరుగుతున్న సర్పంచ్ లము...బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్ ల కుటుంబాలను రోడ్ ల మీదకు తెచ్చి ఆగం చేసింది బిల్లులు ఇవ్వలేక.బిజెపి ప్రభుత్వం మాట ఇచ్చింది కానీ ఇంకా మాట నిలబెట్టుకోవట్లేదు, మాట నిలబెట్టుకోవాలని కోరుకుంటున్నాము...కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చింది బిల్లులు ఇవ్వాలని వేడుకున్నాం.ఎద్దు ఏడ్చిన ఎవుసం ఏసుకు రాదు.సర్పంచ్ లను ఏడిపించిన ప్రభుత్వలు బాగుపడవు.ఆలోచన చేయవలసిన అవసరం ఉంది రాజకీయ పార్టీలు.తోపు అనంగానే పోంగకుర్రి.బుగ్గగాళ్ళు కాకుర్రి పగులకుర్రి.

## మోడీ పటానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన అన్నదాతలకు మోడీ 14 ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచినందుకు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, బిజెపి సీనియర్ నాయకులు నాయకులు బొట్టు అబ్బయ్య, తుమ్మల మురళీధర్ రెడ్డి, గుజ్జ సోమ నరసయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంద్రారెడ్డి, భూత్ అధ్యక్షులు రేగటి మచ్చగిరి, లోడ్ వెంకటయ్య, బబ్బురి వీరస్వామి, లోడి బద్రి, బిజెపి నాయకులు బండారు సత్యనారాయణ,ఎరకల వాసుదేవ్, సాయిరెడ్డి చంద్రారెడ్డి, నరసింహ, మేడి సాగర్, గజ్జెల్లి మధు,మజ్జిగ నరేష్, గుర్రం చైతన్య, గాదని కృష్ణమూర్తి, బీజేవైఎం నాయకులు బండారు సాయి, బొజ్జ పవన్,ఆకుల రవీందర్, పాల్గొన్నారు.

## వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన బిజెపి నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు బండ సోమయ్య కుమారుని పెళ్లికి వచ్చి ఆశీర్వదించిన బిజెపి నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, గుజ్జ సోమ నర్సయ్య, గజరాజు కాశీనాథ్, సాయి రెడ్డి చంద్రారెడ్డి, రాగటి మచ్చగిరి, లోడి బద్రి, రాఘవేందర్ రెడ్డి, గుర్రం చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి జన్మదిన వేడుక

**తొలి అక్షరం/మంథని:మే30:** మంథని పట్టణంలోని ఆటో స్టాండ్లో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని మైత్రి ఆటో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ ఎజాజ్ ఆధ్వర్యంలో బాణసంచాలు పేలుస్తూ వారి అభిమానాన్ని చాటి చెబుతూ, తమ అభిమాన నాయకుడు రాజకీయ జీవితంలో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని,ఎల్లప్పుడూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామనీ అన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లతో కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యవర్గ కమిటీ,సభ్యులు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్స్ పాల్గొనడం జరిగింది.



# అన్నదాతకు మోడి ప్రభుత్వం మద్దతు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పరిధిలో నుంచి వెళ్ళు వలిగొండ-తోర్రూర్ ప్రధాన జాతీయ రహదారిపై పాటిమట్ల గ్రామ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మండల అధ్యక్షుడు గుదె మధుసూదన్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు మరియు మోత్కూర్ మండల ఇన్చార్జి ఏనుగు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు పండించే 14 ఖరీఫ్ పంటలైన వరి ధాన్యానికి 69 రూపాయలు, జొన్నలకు రూ 328, సజ్జలకు రూ 150, రాగులకు రూ 590,వేరుశనగ రూ 480, మొక్కజొన్న రో 175, కందిపప్పు రూ 450,పెసర్లు రూ 86, మినుములకు 400, పొద్దు తిరుగుడు రూ 441, సోయాబీన్ రూ 436, కుసుమలు రూ 579, వలిసెలు రూ 820, పత్తి రూ 589, పెంచుతూ మద్దతు ధర ప్రకటించినందుకు గాను ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. మండల బిజెపి నాయకులు అండెం సుధాకర్ రెడ్డి,భీముడి తిరుమలరెడ్డి, చింతల నర్సిరెడ్డి, ఇట్టబోయిన అంజయ్య, బండారి నరేష్, నల్ల పోగులు వెంకన్న, కడమంచి సైదులు, కడం కిరణ్, శ్రీధర్, నరేందర్, శ్రీకాంత్ మరియు రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వేసవి క్రీడా శిక్షణా శిబిరము ఉపయోగించుకోవాలి

**• క్రీడ సామాగ్రిని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేత**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** జిల్లా యువజన వేసవి క్రీడా శిక్షణ శిబిరం అనాజీపురం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిభిరం 30వ రోజు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం రోజున శిబిరానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ హాజరయ్యారు.అనంతరం ఈ శిబిరంలో పాల్గొన్న 120 మంది క్రీడాకారులకు ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడ సామాగ్రి అయినా క్యారం,చెస్, వాలీబాల్,రింగ్ బాల్, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి కాలంలో ఇలాంటి క్రీడ శిక్షణ శిబిరాలను ఉపయోగించుకోవాలని దీని ద్వారా విద్యార్థులు మానసికంగా శారీరకంగా అభివృద్ధి చెందారని తెలిపారు. ఇలాంటి శిబిరాలకు ముందు ముందు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ కే టీం సభ్యుడు అయిన బాత్కా అశోక్, అరవింద్, రఫిక్, నవీన్, ఇంద్రయ్య, వెంకటేష్, బాలకృష్ణ క్యాంపు నిర్వహణ అధికారి (కోచ్) పిట్టల అంజయ్య, శ్రీశైలం నవీన్ సాయినాథ్, వర్షిత, గణేష్, నవీన్,గ్రామ యువత పాల్గొన్నారు.



## రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా నియమకమైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**- ఏఐసీసీ , పీసీసీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపిన రఘునాథ రాజు భాస్కరుని**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కాంగ్రెసు పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు భాస్కరునీ శుక్రవారం రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా ( పి ఏ సి) నియామకమైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులుగా బీర్ల ఐలయ్యని నియామకం చేసిన ఏఐసీసీ , పీసీసీ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు . సమర్థవంతమైన నాయకుడు నిరంతరం పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసే నాయకుడు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి త్వరలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో కూడా మంత్రి పదవి రావాలని ఆకాంక్షించారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీని ప్రారంభించిన మండల విద్యాధికారి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని ఆత్మకూరు(ఎం) మండల విద్యాధికారి కె.మహాదేవరెడ్డి శుక్రవారం రోజున ప్రారంభించటం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మరియు విద్యా శాఖ ఆదేశానుసారం పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, విద్యార్థులకు అందించనున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న, ఉపాధ్యాయులు కె.శ్రీనివాస్,మండల రిసోర్స్ సెంటర్ కంప్యూటర్ ఆపరేటర్ మురారిశెట్టి వెంకటేశ్వర్లు గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

## బాలుడిని చితకబాదిన లింగా నాయక్ పైన చర్యలు తీసుకోవాలి

**- మోటాకోండుర్ మండల కురుమ సంఘం అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం కురుమ**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో దాహం తీర్చుకునేందుకు బోరుబావి దగ్గరికి వచ్చిన బాలుడిని ఓ కానిస్టేబుల్ చితకబాదిన ఘటన ఆలస్యంగా వెలుగలోకి వచ్చింది. మండల కేంద్రానికి చెందిన మజ్జిగ ప్రవీణ్ తమ వ్యవసాయ బావి వద్ద గొర్రెలను మేపుతున్న తన తల్లి వద్దకు భోజనం తీసుకుని వచ్చాడు. మధ్యాహ్నం సమయం కావడంతో పక్కనే ఉన్న బావి వద్దకు వెళ్లి మోటార్ ఆన్ చేసి నీటిని తాగాడు అలాగే గొర్రెలకు కూడా నీటినీ తాగించాడు. ఇదంతా గమనించిన పొలం కౌలుదారుడు కానిస్టేబుల్ లింగా నాయక్ గొర్రెలు బీడు భూముల్లోకి వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేసి బాలుడిని చితకబాదాడు అడ్డుగా వచ్చిన బాలుడు తల్లిని కూడా దాడి చేశాడని బాలుడు తల్లి విజయ ఫిర్యాదు చేశారు. దీనిపై తగిన చర్య తీసుకోవాలని మోటకొండూరు మండలం కురుమ సంఘం అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం అన్నారు.



# వడ్డె ఓబన్న విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ

### ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30: తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పల్లపు బాలయ్య ఆధ్వర్యంలో వడ్డెర ముద్దుబిడ్డ ఉయ్యాల వాడ నరసింహారెడ్డి సర్వ సైన్యాధికారి స్వతంత్ర సమయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కోసం శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ వడ్డెర ముద్దుబిడ్డ స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న చరిత్ర గురించి భావితరాల తెలియడం కోసం ఇలాంటి మహనీయులను గుర్తించుకొని వాళ్ళ విగ్రహాలు ఆవిష్కరించడం ఎంతో శుభ సూచకం. మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వీరులను గుర్తుంచుకొని వారి ఆశయాల సాధన కోసం ఐక్యంగా ఉండి పోరాడాలని సూచించారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పీట్ల మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వడ్డెరలు వడ్డే ఓబన్న ఆశయాల సాధన కోసం, వడ్డెర జాతి భావితరాల తలరాతలు మారాలంటే రాష్ట్రంలో ఉన్న వడ్డెరలంతా కలిసికట్టుగా ముందుకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తరి గణేష్ మాట్లాడుతూ వర్తకం కోసం వచ్చి భారతదేశాన్ని పిండి పిప్పి చేస్తున్న తరుణంలో మేము కష్టపడి పండించిన పంటను ఎందుకు కట్టాలి శిస్తు మీకంటూ 5000 మంది సైన్యంతో బ్రిటిష్ వారిని గడగడ అల్లాడించిన వీరున్ని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో మంచిదని భావితరాల వడ్డెర పిల్లలకు ఇలాంటి మహనీయుడు మన కులంలో పుట్టి తను నివసించే ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఇబ్బంది కలిగితే వీరోచితంగా పోరాటం చేసి అమరుడైన సందర్భంగా వారి ఆశయాలను ఆకాంక్షలు నెరవేర్చడం కోసం కలిసికట్టుగా ముందుండి సహకరించాలని ఈ సందర్భంగా మాట్లాడారు. వీరుని విరత్వాన్ని పులికి పుచ్చుకొని వడ్డెర బిడ్డలు వడ్డెర ఎస్టీ సాధన కోసం కలిసికట్టుగా పనిచేయాలని వడ్డెర ఆశయాలను హక్కులను సాధించడం కోసం పనిచేయాలని సందర్భంగా కోరారు.వచ్చేనెల 22వ తారీకు యాదాద్రి జిల్లా 16 మండలాల ముఖ్య నాయకుల తో ఇట్టి కార్యక్రమం పైన సమావేశం జరుగుతుంది కావున జిల్లాలో ఉన్న వడ్డెరలు అందరూ రాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు బోదాసు మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్,జిల్లా కార్యదర్శి వరికుప్పల స్వామి,జిల్లా కార్యదర్శి వల్లపు నరసింహ,ఆలేరు మండల అధ్యక్షుడు మార్ల సత్తయ్య,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పల్లపు తిరుపతి, కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షుడు పల్లపు బాబు, ఆలకుంట్ల శీను,శివరాత్రి స్వామి,శివరాత్రి మల్లేష్,దండ్ల భానుచందర్,దండ్ల వెంకటయ్య,శివరాత్రి పోశయ్య,దండ్ల బాల నరసింహ,శివరాత్రి నరేష్,పల్లపు శీను, కొడదాల మహేందర్, పల్లప్ కుమార్, శివరాత్రి మహేష్,పల్లప్ నగేష్, బోదాసు దుర్గయ్య, బోదాసు లింగయ్య, బోధస్ సంతోష్, పల్లపు వాసు, పల్లపు దుర్గయ్య,పల్లపు అంజయ్య, కొమ్మరాజుల రాజు, పట్టణ వడ్డెర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల అయిలయ్య నీ పద్దతి మార్చుకో!

- **కేసీఆర్, కేటీఆర్లపై విమర్శిస్తే సహించేదిలేదు**
- **బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య కురుమ**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నీపద్దతి మార్చుకో.. మాటిమాటికి రాష్ట్ర తొలిసీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్లను విమర్శించిన సహించేది లేదని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు, కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కర్రె వెంకటయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్, కేటీఆర్పై స్థాయిని మించి మాట్లాడితే మంత్రి పదవి వస్తుందని భ్రమలో ఉన్నావని అన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది కాంగ్రెస్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు లేనిది, అత్యుత్సాహం ప్రదర్శించి మాట్లాడుతున్నావని తెలిపారు. కవిత మాటలను వక్రీకరించి మాట్లాడటం సరైంది కాదన్నారు. కేసీఆర్ కుటుంబం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. వ్యక్తిగత దూషణలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడాలని అన్నారు. అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి ఒక్కరూపాయి కేటాయించలేదన్నారు. దమ్ముంటే గుట్ట అభివృద్ధికి నిధులను తీసుకురావాలన్నారు. ఆలేరులో ఎన్నో సమస్యలున్నాయని ఇప్పటి వరకు అభివృద్ధి శూన్యమన్నారు. ఆలేరు నియోజకవర్గంలో కేవలం స్వంత గ్రామమైన సైదాపురం గ్రామానికే వందశాతం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశావని, ఇప్పటి వరకు నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు పథకాలను ఎందుకు వంద శాతం అమలు చేయలేకపోతున్నావో చెప్పాలన్నారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆలేరు అభివృద్ధిపై దృష్టి సారించకపోగా ప్రశ్నించిన ప్రతిపక్షం నాయకులను విమర్శిస్తూ కాలయాపన చేస్తున్నావన్నారు. ఇప్పటికైన బుద్ధి తెచ్చుకుని స్థాయిని మించి విమర్శించే పనులు మానీ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుణగంటి బాబురావుగౌడ్, శారాజీ రాజేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు అభివృద్ధి ప్రధాత ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు

- **తెలిపిన ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి**

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే అభివృద్ధి ప్రధాత జల భాంధవుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. ఆలేరు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదములు. నియోజకవర్గ త్రాగు సాగు నీటి సమస్యను తీర్చే గంధమల్ల రిజర్వాయర్తో పాటు విద్యా వైద్య సదుపాయాలను కల్పించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజీ,కల్వర్టులు బ్రిడ్జి నిర్మాణ పనులు, మరియు భారీ ఎత్తున రోడ్ల నిర్మాణ పనులు, యాదగిరిగుట్ట ఆలయ పరిధిలో వేద పాఠశాల, రైతులు పండించిన ధాన్యం నిల్వ చేయటానికి వేర్ హౌస్ గోదాములు,మార్కెట్ యార్డ్ గోదాములు, వివిధ అభివృద్ధి పనుల మంజూరుకు సంబంధించి మొత్తం 1200ల నుండి 1500ల కోట్ల రూపాయలను మంజూరు చేయించి ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి రాష్ట్రంలో ఆలేరును ఆదర్శ నియోజకవర్గంగా నిలబెడుతున్న బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఆలేరు నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదములు తెలిపిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.



# జిల్లాలో పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

- **సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) జిల్లాలో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆరో తేదీన జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి వినతి పత్రము అందజేయనున్నట్లు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు తెలిపారు.మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని మూసి ప్రక్షాళనకు నిధులు కేటాయించిన పనులు ప్రారంభించలేదన్నారు. భువనగిరి నుండి అడ్డగూడూరు వరకు సాగునీటి కోసం చేపట్టిన బునాదిగానీ కాలువ పనులను వెంటనే పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలన్నారు.గంధమల్ల ద్వారా సాగునీటి కోసం 1984లో ఓర్బూరు నుండి గంధమల్ల వరకు పాదయాత్ర చేపట్టామని ఆ పోరాట ఫలితమే ఇప్పుడు మోక్షం లభించిందని అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానంలో మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు.యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీని ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. కొండ కింద ఉన్న ఘాటు రోడ్డుని తొలగించి వ్యాపారులు వ్యాపారం నిర్వహించుకునేలా చూడాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజీ ఏర్పాటు ఏ ప్రాంతంలో జరుగుతుందో స్పష్టత ఇవ్వాలన్నారు.వెంచర్ల ఏర్పాటు కోసం సాగు భూములను ఇవ్వవద్దని,ఈ ప్రాంతంలో భూముల విలువలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం శుక్రవారం రోజున ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మోటాకోండుర్ మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# డిమాండ్ల సాధనకోసం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే30:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని వందలాదిమంది కార్మికులతో డిమాండ్ల సాధన కోసం మహాధర్నా నిర్వహించడం జరిగింది.కార్మికుల డిమాండ్స్1) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలి. 2) రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలి. 3) మున్సిపల్ పట్టణాల్లో, నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించి పేదలకు, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలి. 4) జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేసి కార్మికులకు ఇవ్వాలి. 5) ఉపాధి హామీలో పనిచేస్తున్న బార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా, కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలి. 6) పని ప్రదేశంలో కార్మికులకు తాగడానికి మంచినీరు ప్రతి గ్రామ పంచాయతి నుండి విధిగా అందించాలి. 7) పని ప్రదేశంలో నీడ కోసం టెంట్, ప్రమాదంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలి. 8) 2025 జనవరి నుండి బందు చేసిన (నిలుపుదల చేసిన) నూతన జాబు కార్డులను దరఖాస్తు చేసుకున్న వారందరికి ఇవ్వాలి. 9) జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 164 ఫీల్డ్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయాలి. 10) ఖాళీగా ఉన్న ఏ.పి.ఓ పోస్టులను భర్తీ చేయాలి. 11) పని ప్రదేశంలో కూలీలను రోజుకు రెండు సార్లు ఫోటో తీసే విధానాన్ని





రద్దు చేయాలి. 12) సమ్మర్ అలవెన్సులు, నాలుగు కిలోమీటర్ల దూరం దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలి. 13) ఆధార్ కార్డుతో లింక్, ఆన్ లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలి. కార్మికులు చేసిన పనికి వారం వారం పే స్లిప్పులు ఇవ్వాలి. 14) ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి. 15) ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాలి. 16) వాచర్లను, సీనియర్ మేట్లను ప్రత్యేకంగా గుర్తించాలి, సంవత్సరం మొత్తం పనులు కల్పించాలి, అర్హత కలిగిన వారికని ఎఫ్.ఏ.లు గా ప్రమోషన్ ఇవ్వాలి. 17) పని ప్రదేశంలో ప్రమాదం జరిగి కార్మికులు గాయపడితే ఏ ఆసుపత్రికలోనైనా ఉచిత వైద్యం చేయించాలి, పని చేయని రోజులలో కూడా కూలీ డబ్బులు చెల్లించాలి. 18) పని ప్రదేశంలో ప్రమాదం జరిగి మరణిస్తే 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. 19) పని కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పని ఇవ్వకుంటే చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలి. 20) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసిన 10,517 మందికి వెంటనే డబ్బులు ఇవ్వాలి. 21) 20 గుంటల లోపు భూమి ఉన్న ప్రతి పేద కుటుంబాన్ని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో ఎంపిక చేసి 12 వేల రూపాయలు ఇవ్వాలి. 22) ప్రభుత్వం ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కమిటీలో వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులకు కూడా అవకాశం కల్పించాలి.

వందలాది మంది కార్మికులతో దద్దరిల్లిన కలెక్టరేట్

# నియోజకవర్గంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తాను

- కళాశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో ప్రిన్సిపల్, అధ్యాపకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- స్టేషన్ ఘనపూర్ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది
- 2025 - 26 విద్యా సంవత్సరం నుండి డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణ ప్రారంభం
- వచ్చే ఏడాది విద్యార్థులకు శాశ్వత డిగ్రీ కళాశాల భవనం
- డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తొలి అక్షరం/హనుమకొండ, మే 30:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అందులో భాగంగానే.. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ తరగతులు ప్రారంభించుకోబోతున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలియజేశారు. శుక్రవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని శివునిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తాత్కాలికంగా డిగ్రీ కళాశాల తరగతుల నిర్వహణ నేపథ్యంలో కళాశాలలో విద్యార్థులకు కనీస వసతుల ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కళాశాలలో ప్రస్తుత పరిస్థితులను పరిశీలించిన ఎమ్మెల్యే కళాశాల ప్రిన్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని





అన్నారు. మార్చి నెలలో రూ. 8 కొట్ల 4 లక్షల 59 వేల రూపాయలతో నూతన డిగ్రీ కళాశాల మంజూరు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. డిగ్రీ కళాశాలకు అవసరమైన 18 మంది అధ్యాపకులు, 8 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ఏర్పాటుకు మంజూరు రావడం జరిగిందన్నారు. %దీూ, దీజశీఎ జశీఎజూబ్వతీ, దీూజ జశీఎజూబ్వతీ, వీూజ, ద్గీజ శ్రీఱటవ ంఎఱవఅఎవం, జశీఎజూబ్వతీ% కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలియజేశారు. మొత్తం 240 సీట్ల అడ్మిషన్ల కొరకు విద్యార్థులు ఆన్ లైన్ లో అప్లై చేసుకోవాలన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందుతారని తెలిపారు. నూతన డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే సూచించారు. ఉపాధ్యాయులు అకింత అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అప్పుడే విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని, ప్రభుత్వ విద్యాలయాలు దయనీయ స్థితికి చేరకుండా ఉంటుందన్నారు. ప్రస్తుతం డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వెంటనే టాయిలెట్స్, ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్స్, ఫర్నిచర్, డిజిటల్ బోర్డు, త్రాగునీరు సౌకర్యాలతో పాటు పరిసరాలను శుభ్రం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.వచ్చే ఏడాది కల్లా శాశ్వత డిగ్రీ కళాశాల భవనం విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. అందుకు సంబంధించి త్వరలోనే టెండర్స్ పిలవడం జరుగుతుందన్నారు. విద్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హెచ్చరించారు. కమిట్మెంట్ తో పని చేసే వారిని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ విద్యాలయాల్లో హాజరు శాతం పెరుగుతుందన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని ప్రాథమిక పాఠశాల నుండి డిగ్రీ కళాశాల వరకు ప్రత్యేక దృష్టి పెట్టి అధికారులంతా కలిసి డ్రైవ్ చేపట్టి మౌలిక వసతులతో పాటు మంచి ఉత్తీర్ణత శాతం పెరిగే విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గం లోని విద్యాలయాల్లో మౌలిక వసతుల ఏర్పటు కోసం 10 కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, డి ఈ, ఆర్డీవో, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం







- యతి రాజారావు పార్కులో యోగా శిబిరం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు),మే30:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, గత శుక్రవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఒక యోగా అభ్యసన శిబిరం నిర్వహించబడింది. స్థానిక యతి రాజారావు పార్కులో జరిగిన ఈ శిబిరానికి జిల్లా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్ ఇన్‌ఛార్జ్, సీనియర్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ పాలడుగుల, మరియు యోగా శిక్షకులు మురళీకృష్ణ స్పందనలు సారథ్యం వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ కిరణ్ కుమార్ నిర్దేశించిన యోగ ప్రణాళికలో భాగంగా యువతీ, యువకులు, మధ్య వయస్కులకు యోగా వల్ల కలిగే ప్రయోజ నాలను వివరించారు. శిబిరంలో పాల్గొన్న వారంతా యోగాభ్యాసం చేసి, ప్రణాళికలో సూచించిన విధంగా తమ తమ యోగాభ్యాస చిత్రాలను సోషల్ మీడియా గ్రూపులలో పంచుకున్నారు.

# భూపాలపల్లిలో దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/భూపాలపల్లి, మే 30 :** ఐఎన్‌టీయూసి సెక్రటరీ జనరల్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం. రాష్ట్ర దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐ ఎన్ టీ యూ సి కార్యాలయం ఆవరణలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య జనరల్ సెక్రటరీ పసునూటి రాజేందర్ టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్ బ్రాంచ్ సెక్రటరీ హుస్సేన్, ఐ ఎన్ టీ యు సి సీనియర్ నాయకులు అప్పం రాములు, సమ్మిరెడ్డి , కొలిపాక నర్సింగ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.










# కార్మికుల పక్షాన నిరంతరం నిలిచే గొంతుక సీఐటీయు

**తొలి అక్షరం/రామన్నపేట మే 30:** నిరంతరం కార్మికుల పక్షాన నిలిచే నిజమైన గొంతుక సీఐటీయు అని సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు అన్నారు సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో హమాలి, గ్రామ పంచాయంతి, భవన నిర్మాణ కార్మిక సంఘం వివిధ కార్మిక రంగాలలో ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఐటీయు దేశ వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పాటుపడుతుందన్నారుకార్మికుల శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని పోరాడుతుంది..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల కార్మికులు సీఐటీయూ సంఘంలో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండెల బిక్షం,నకిరేకంటి రాము,మేడి కిరణ్, లింగస్వామి, సత్తయ్య, బొడ్డు రమేష్, కాలిమేర లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వంతెన వేయించగలరు

**- మునిపంపుల రైతులు**



**తొలి అక్షరం/రామన్నపేట మే 30:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామ పరిధిలో అసఫ్ నగర్ (రాసు కాలువ) అవతల వైపు 500 ఎకరాల భూమి కలిగి ఎంతో మంది రైతులు వ్యవసాయంతో కుటుంబాన్ని పోషించుకుంటూ కూలీలకు జీవనోపాధి కల్పిస్తున్న రైతులకు వంతెన లేక 30 సంవత్సరాలు నుంచి ఎన్నో బాధలు కష్టాలు ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులు కలిసిన పత్రాల వరకే పరిమితం మాటల వరకే చేష్టలు చేస్తామని హామీ ఇస్తూ ఇప్పటివరకు వంతెన మంజూరు గాక ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఇక్కడి రైతులునేటికైనా అధికారులు స్పందించి రైతుల కష్టాలు తీర్చగలరని రైతులు కోరుకుంటున్నారు


# మునిపంపుల గ్రామంలో ప్రారంభమైన బొడ్రాయి పండుగ

**తొలి అక్షరం/రామన్నపేట, మే 30:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో బొడ్రాయి పండుగ పురస్కరించుకుని శ్రీ ఉమామహేశ్వర అభయాంజనేయ స్వామి నవగ్రహా నందీశ్వర స్వామికి అభిషేకాలు అర్చనలు జరుపబడినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు అవార్డులు సరికాదు

● జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్



తెలంగాణ ప్రభుత్వం దాదాపు పదకొండేళ్ల తర్వాత నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎఫ్ డీసీ ఛైర్మన్ దిల్ రాజు, జ్యూరీ ఛైర్మన్ మురళీ మోహన్ ఆధ్వర్యంలో విజేతలను నిర్ణయించారు. 2024లో వచ్చిన సినిమాల్లోని అన్ని కేటగిరీలకు అవార్డులను ప్రకటించగా.. తాజాగా2014 నుంచి 2023 వరకు వచ్చిన సినిమాలకు బెస్ట్ ఫిలిం అవార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ.. ఒకే సినిమాకు ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలు అవార్డులు ఇవ్వడం మంచిది కాదన్నారు. రెండు రాష్ట్రాలు ఒకే ఏడాది అవార్డులు ఇవ్వొద్దు. ఎందుకంటే ఒక రాష్ట్రం ఒక సినిమాకు అవార్డు ఇస్తే మరో రాష్ట్రం అదే కేటగిరీలో ఇంకో సినిమాకు అవార్డు ఇస్తే భిన్నాభిప్రాయాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకే ఒక ఏడాది ఒక రాష్ట్రం ఇస్తే ఇంకో ఏడాది ఇంకో రాష్ట్రం అవార్డు ఇవ్వాలి. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలు ముఖ్యమే. ఎవరు ఎక్కువ కాదు.. ఎవరు తక్కువ కాదు. కాబట్టి రెండు రాష్ట్రాలు ఈ విషయంలో అవగాహనకు రావాలని మురళీ మోహన్ అన్నారు.

# గత చిత్రలకూ గద్దర్ అవార్డులు

● 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక

తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీనటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు- సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు- తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల, మూడో ఉత్తమ చిత్రం : అల్లుడు శీనునఉ ఎంపిక చేశారు. 2015లో ప్రథమ ఉత్తమ చిత్రం: రుద్రమదేవి,రెండో ఉత్తమ చిత్రం: కంచె,మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు, ఎంపికయ్యింది.




2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి. 2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2,రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటిరెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి. 2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫొటోమూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలొడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్ఆర్ఆర్, రెండో ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి. ఆరు ప్రత్యేక అవార్డులివే..ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణపైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నంబీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్నాగిరెడ్డి – చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్

# తప్పుచేస్తే..క్షమాపణ కోరేవాడిని: కమలహాసన్




స్టార్ యాక్టర్ కమల్ హాసన్ ఇటీవల తన కొత్త సినిమా థగ్ లైఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ భాష గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. కన్నడ భాష తమిళం నుంచి పుట్టిందని ఆయన వ్యాఖ్యానించడంపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం కర్ణాటకలో రాజకీయ రంగు పులుముకుంది. కమల్ హాసన్ సినిమాను రాష్ట్రంలో బ్యాన్ చేస్తామని రాజకీయ పార్టీలు హెచ్చరించాయి.అయితే, తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పడానికి కమల్ హాసన్ నిరాకరించారు. తన వ్యాఖ్యలు తప్పు అని భావిస్తేనే క్షమాపణలు చెప్పేవాడిని సమర్థించుకున్నారు. 'నాకు గతంలో బెదిరింపులు వచ్చాయి. కానీ ప్రేమ ఎప్పుడూ గెలుస్తుంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ పట్ల నాకు ఉన్న ప్రేమ నిజం. ఒక ఎజెండా ఉన్నవారు మాత్రమే వేరే విధంగా అనుమానిస్తారని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, తాను చట్టాన్ని, న్యాయాన్ని నమ్ముతానని చెప్పారు. మరికొన్ని రోజుల్లో డీఎంకే మద్దతుతో రాజ్యసభలో అడుగుపెట్టనున్న కమల్ హాసన్ ఈ వ్యాఖ్యలతో దుమారాన్ని రేపారు. భాషను అమితంగా ప్రేమించే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోఇది పెద్ద వివాదంగా మారింది. కన్నడ రక్షణ వేదిక అతడిపై కేసు నమోదు చేసింది. కర్ణాటకలో సినిమా బిజినెస్ కావాలి, అయినా కూడా కన్నడను అవమానిస్తారా..? అని కన్నడ ప్రజలు మండిపడుతున్నారు. కన్నడ కన్నా తమిళం గొప్పదనే ప్రయత్నం చేస్తున్నాడని కమల్ హాసన్‌పై విరుచుకుపడుతున్నారు.



# బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు...


- అదృష్టంగా భావిస్తున్నానన్న బాలయ్య

తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థాననానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు-న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు-న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు-న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.

# మీ హృదయాన్ని కదిలించేందుకు వస్తున్నాం

● కన్నప్పపై ప్రమోషన్స్ పెంచిన మంచు విష్ణు

మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు (ఃశ–తష ÷ఎతష) ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. 28రోజులు మాత్రమే మిగిలిఉంది. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం' అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకు తీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో విష్ణు పోస్ట్‌కు నెటిజన్‌లు దీనిపై కామెంట్స్ పెడుతున్నారు. 'హార్డ్‌డ్రైవ్ దొరికిందా అన్నా ' అని అడుగుతున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.



# ముగ్గురు హీరోల భైరవం

● తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా మార్పు




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్.. ఇలా ముగ్గురు హీరోల కలిసి ఓ సినిమా చేస్తున్నారంటే ఖచ్చితంగా సినిమాపై ఆసక్తి ఏర్పడుతుంది. పైగా ఈ ముగ్గురూ సినిమాలకి కొంత విరామం ఇచ్చారు. అలాంటి ముగ్గురు హీరోలు కలిసికట్టుగా 'భైరవం'తో ప్రేక్షకులు ముందుకు రావడం విశేషం. పైగా ఇది తమిళ 'గరుడన్' రిమేక్. తమిళ్ లో ఈ కథ మంచి విజయాన్నే అందుకుంది. కథ: గజపతివర్మ (మంచు మనోజ్), వరద (నారా రోహిత్) ఇద్దరూ మంచి మిత్రులు. వీరిద్దరి నమ్మిన బంటు- శ్రీను (బెల్లంకొండ సాయి శ్రీనివాస్). ఆ ఊర్లో వారాహీ అమ్మవారి గుడికి చెందిన భూముల మీద దేవాదాయ శాఖ మంత్రి (శరత్ లోహిత) కన్ను పడుతుంది. ఈ కుట్ర ప్రాణ స్నేహితులైన గజపతి, వరద, శ్రీను మధ్య ఎలాంటి విభేదాలని తీసుకొస్తుంది? ఎలాంటి పంతానికి కారణం అవుతుంది? గజపతి భార్య నీలిమ (ఆనంది), వరద భార్య పూర్ణిమ (దివ్యా పిళ్ళై), శ్రీను ప్రేమించిన అమ్మాయి వెన్నెల (అదితి శంకర్) ఈ కథలో ఎలాంటి పాత్రలు పోషించారు? అనేది మిగిలిన స్టోరీ.ఒరిజినల్ గా వెట్రిమారన్ తయారుచేస్తున్న కథ ఇది. ఆయన కథల్లో డెప్త్ వుంటుంది. కథ పరంగా చూసుకుంటే గరుడన్ బలమైనదే. గరుడన్ సినిమా చూసిన జనాలు కూడా కథ బావుంది కానీ స్క్రీన్ ప్లే లో కొత్తదనం లేదనే విమర్శ చేశారు. దర్శకుడు విజయ్ కనకమేడల ఈ కథని తెలుగులో ఆడియన్స్ అభిరుచికి తగ్గట్టుగా మలచడానికి తనవంతు ప్రయత్నం చేశాడు. ఈ ప్రయత్నంలో ఓ మాస్ కమర్షియల్ సినిమాని తీర్చిదిద్దడంలో కొంతమేరకు సక్సెస్ అయ్యాడు. చైల్డ్ వుడ్ ఎపిసోడ్ తో కథ మొదలౌతుంది. అయితే అది కాస్త నీరసంగానే సాగుతుంది. ముగ్గురు హీరోల పాత్రలు ఎస్టాబ్లెస్ చేసిన తర్వాత కథలో జోష్ వస్తుంది. ముఖ్యంగా ఇంటర్వెల్ కి ముందు ఓ ముప్ఫై నిముషాలు ఆడియన్స్ కథలో ఎంగేజ్ చేసే విధంగా యాక్షన్ ని డిజైన్ చేశాడు దర్శకుడు. మిత్రులు శత్రువులుగా మారడం, ఇంట్రవెల్ బ్యాంగ్ తీర్చిదిద్దిన తీరు, గుడి నేపథ్యంలో సాగిన యాక్షన్ సీక్వెన్స్, శ్రీను క్యారెక్టర్ పూనకం... ఇవన్నీ ఆకట్టు-కునేలా తీర్చిదిద్దారు. అయితే సెకండ్ హాఫ్ డ్రామాని పండించడంలో తడబడింది. కథలోని ఆత్మని పట్టు-కోకుండా యాక్షన్ మోడ్‌లోకి నడిపేశారు.

# తుడురుమ్..క్రైమ్ థ్రిల్లర్ మూవీ

● మోహన్‌లాల్ నటనకు పరాకాష్ట

ప్రేక్షకులకు ఆద్యంతం థ్రిల్ పంచే చిత్రాల్లో క్రైమ్ థ్రిల్లర్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటివాటిలో తాజాసెన్సేషన్ 'తుడరుమ్'. కేవలం రూ.28 కోట్లతో నిర్మించిన ఈ మూవీ ఇప్పటివరకూ దాదాపు రూ.230 కోట్లకు పైగా వసూలుచేసింది. తాజాగా జియో హాట్‌స్టార్ వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. షణ్ముగం అలియాస్ బెంజ్ (మోహన్‌లాల్) ట్యాక్సీ డ్రైవర్. భార్య లలిత (శోభ), ఇద్దరు పిల్లలతో ఆనందంగా జీవిస్తుంటాడు. గంజాయి కేసులో షణ్ముగం కారును పోలీసులు సీజ్ చేస్తారు. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా కారు ఇచ్చేందుకు ఎస్ఐ బెన్నీ (బిను పప్పు) అస్సలు ఒప్పుకోడు. అయితే, సీఐ జార్జ్ (ప్రకాశ్ ) మాత్రం బెంజ్ అడగ్గానే కారు తాళాలు ఇచ్చేస్తాడు. అయితే, తమని అడవిలో జరిగే ఓ జాతరకు తీసుకెళ్లమని అడుగుతాడు. అక్కడికి వెళ్లాక బెంజ్‌కు ఓ ఊహించని పరిస్థితి ఎదురవుతుంది. ఎలాగో దానినుంచి బయటపడి ఇంటికి తిరిగొచ్చేసరికి



కొడుకు కనిపించకుండా పోతాడు. దీంతో షణ్ముగం పోలీసులకు ఫిర్యాదు చేస్తాడు. కనపడకుండా పోయిన తన కుమారుడిని వెతికే క్రమంలో విస్తుపోయే విషయాలు బయటకొస్తాయి. అటు- పోలీసులను, ఇటు- బెంజ్‌ను విస్మయానికి గురిచేసిన విషయాలేంటి? అసలు బెంజ్ కుమారుడు ఏమయ్యాడు? అన్నది తెరపై చూడాల్సిందే! మలయాళ చిత్ర పరిశ్రమ ప్రయోగాలకు పెట్టింది పేరు. అగ్ర కథానాయకుడు నటిస్తే ఒకలా.. కొత్త హీరో నటిస్తే మరోలా లెక్కలు వేసుకుని తీసే సినిమాలు తక్కువ. ఇందుకు 65ఏళ్ల మోహన్‌లాల్ మినహాయింపు ఏమీ కాదు. ఒకసారి ఎలివేషన్స్‌తో కూడిన'ఎల్2: ఎంపురాన్'లో మాస్ హీరోగా కనిపిస్తే, ఆ వెంటనే 'తుడరుమ్'లాంటి ఇద్దరు పిల్లలున్న కథలోనూ ఒదిగిపోయి ప్రేక్షకులకు థ్రిల్ పంచుతారు. దర్శకుడు తరుణ్ మూర్తి ఎంచుకున్న ఈ కథ రొటీన్ క్రై-మ్ థ్రిల్లరే అయినా, చివరివరకూ ప్రేక్షకుడికి ఉత్కంఠ పంచడంలో విజయం సాధించారు. అదే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకునేలా చేసింది. ఆరంభ సన్నివేశాల్లోనే ట్యాక్సీ డ్రైవర్‌గా బెంజ్ జీవితం, అతడి కుటుంబం, స్నేహితులు ఇలా ప్రతి పాత్రను పరిచయం చేసుకుంటూ వెళ్లారు. అయితే, అదేంటి? వాళ్ల బెంజ్‌ను ఎందుకు పావుగా వాడుకుంటున్నారన్న విషయాలను మాత్రం చాలా తెలివిగా, ఆద్యంతం అలరించేలా ఆ సన్నివేశాలను తీర్చిదిద్దాడు దర్శకుడు. తన కుమారుడు కనిపించ కుండా పోవడానికి పోలీసులే కారణమని తెలుసుకున్న తర్వాత కథ మొత్తం ఒకవైపు థ్రిల్ పంచుతూనే మరోవైపు యాక్షన్ మోడ్‌లోకి మారిపోతుంది. ద్వితీయార్ధంలో కథకు సంబంధించి ఒక్కొక్కటిగా చిక్కుముడిని విప్పుకొంటూ తెరపై ఆవిష్కరించిన విధానం మెప్పిస్తుంది. కనిపించకుండా పోయిన కొడుకు కోసం ఓ తండ్రి పడే ఆవేదనను, పోలీసులపై తన ఆవేశాన్ని చాలా సన్నివేశాల్లో కంటితోనే పలికించారు.